క్లుప్తంగా

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



కల్వకుర్తి: పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం పుస్తకాలు, వాటర్ బాటిళ్లను హ్యూమన్ సొసైటీ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో నజీర్, జమీల్ అహ్మద్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి రామయ్య, పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేశ్, వీఆర్‌ఏ జేఏసీ చైర్మన్ విజయ్, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, కొండయ్య, కార్మికులు లింగస్వామి, సైదులు, కృష్ణమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి

వెల్దండ: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఏళ్లుగా జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తు అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, వెల్దండ సీఐ రామకృష్ణ, ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు నాగరాజుగౌడ్, జర్నలిస్టులు రాజయ్య, తంబాలు, కర్ణాకర్‌గౌడ్, శ్రీనివాసులు, మల్లేష్, రామకృష్ణ, మల్లేష్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాండురంగారావుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. వృద్ధాప్యంలో ఉన్న ఆయన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు తమవంతుగా 1999–2000లో పదో చదివిన పూర్వ విద్యార్థులు రూ.12వేల నగదు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వినయ్‌కుమార్, ప్రదీప్, మహేష్, నరేష్, సురేష్, శ్రీనివాసులు, ఉస్మాన్, బాలకృష్ణ, రాఘవేంద్ర, రాజు తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని శుభాష్‌నగర్‌లో వెలిసిన లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామున సుప్రభాత సేవలతో ఉత్సవాలు ఆరంభమయ్యాయి. భక్తులు ఉత్సవాలకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ దంపతులు పూజల్లో పాల్గొని ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గీతాపారాయణం, హనుమాన్ ఛాలీస , పూజలు నిర్వహించారు.

నిందితుడి రిమాండ్

అచ్చంపేట: చోరికి పాల్పడిన వ్యక్తికి బుధవారం నాగర్‌కర్నూల్ జడ్జి 14రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. ఈనెల 10న పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన శేఖర్ ఇంట్లో మేదరి సాగర్ 2.50 తులాల బంగారం, 65 తులాల వెండి, రూ.90 వేల నగదు చోరి చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా సాగర్ చోరికి పాల్పడినట్లు రుజువు కావడంతో అతడిని కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

'దళితబంధు'తో మేలు

చారకొండ: దళిత బంధు పథకంలో మంజూరైన యూనిట్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని తుర్కపల్లిలో కావలి మురళికి దళిత బంధు పథకంలో మంజూరైన యూనిట్‌ను శ్రీశైలం ఎక్స్‌రోడ్డు వద్ద నూతన టీ టైమ్ హోటల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కమలాకర్ రావు, రాంకొండ, కోఆప్షన్ సభ్యులు సలీం, సర్పంచ్‌లు నరేష్ నాయక్, రమేష్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ ఆశయసాధనకు కృషి



వెల్దండలో సేవాలాల్ మహరాజ్‌కు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు, నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలోని గిరిజన భవనంలో బుధవారం సంత్ సదుర్గు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వారు సంత్‌సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. గిరిజనులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, ఎంపీపీ విజయ, జెడ్పీటీసీ విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పంతు నాయక్, జైపాల్‌నాయక్ ఉన్నారు.

లింగాల: బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా చేశారు. మండల కేంద్రంలోని మేరమ్మ భవాని ఆలయంలో భోగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దారారంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

కోడేరు: మండలంలోని నాగులపల్లితండా, నార్యనాయక్ తండాలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చారకొండ: సంత్ సేవలాల్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని సూకలచింత వాడికతండాలో బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవలాల్ చిత్రాపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు.

బిజినేపల్లి: మండలంలోని గంగారం పెద్ద గ్రామ పంచాయతీలో సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.



లింగాల మేరమ్మ భవాని ఆలయంలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బంజారాలు

కాంగ్రెస్‌కి పూర్వవైభవం తీసుకురావాలి



హాథ్ సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించిన ఆశ్లేషారెడ్డి

వెల్దండ: రాష్ట్రంలో కాంగ్రెస్‌కి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జవహర్ లాల్ బాలల వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్, కాంగ్రెస్ నాయకురాలు చల్లా ఆశ్లేషారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. యాత్రలో ఇంటింటికి కార్యకర్తలు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. యువకులు, ఉద్యోగులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి దేశస్థాయిలో అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింట తిరుగుతూ ప్రజలను కలిశారు. కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, కిసాన్‌సెల్ తాలుకా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు జోగయ్య, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, హమీద్, ఎర్రశ్రీనుముదిరాజ్, కొండల్ యాదవ్, రషీద్, గోపాల్,, రమేష్, నిరంజన్‌గౌడ్, శ్రీను, భరత్, రామకృష్ణ, శ్రీకాంత్ ఉన్నారు.

గోమాతకు సేవలు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని దేవుడి ఆవుకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సేవలు నిర్వహించారు. ఆవు కంటికి గాయం తగిలి క్యాన్సర్‌గా మారింది. దీంతో కొన్ని రోజులుగా కంటి నుంచి విపరీతమైన రక్తస్రావం జరగడాన్ని గమనించిన బాబిదేవ్ ఆవును సాయిమందిరం వద్ద ఉన్న గోశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మంగళవారం రాత్రి రక్తస్రావం విపరీతంగా జరగడంతో వెటర్నరీ ఏడీ జగదీశ్వర్‌కి సమాచారం అందించారు. అర్ధరాత్రి 12 గంటలకు క్యాన్సర్ సోకిన కన్నుకు ఆపరేషన్ చేసి కన్నును తొలగించారు. ఆపరేషన్‌కు అవసరమైన మందులను పట్టణానికి చెందిన రవి అందించి తన ఉదారతను చాటుకున్నారు. పశువైద్యుడు రాజేశ్‌కుమార్, కాంపౌండర్ సుధీర్, పరిషత్ సభ్యులు రాజు యాదవ్, దిలీప్, దయాకర్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ఆవుకు శస్త్రచికిత్స

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బొల్ల కర్రెన్న ఆవు గత రెండు రోజులుగా అరగని పదార్థాలు తినడంతో కడుపు ఉబ్బి అయ్యాస పడుతోంది. ఈ మేరకు బుధవారం పశువైద్యులు డాక్టర్ భాను కిరణ్, డాక్టర్ రాజేష్‌కుమార్ శస్త్రచికిత్స చేసి కడుపులో ఉన్న వంద కిలోల అరగని ఆహార పదార్థాలను బయటకు తీశారు. ఆవుకు శస్త్రచికిత్స చేయడంతో డాక్టర్లను అభినందించారు.

కళాకారులను ఆదుకోవాలి

కొల్లాపూర్: కళాకారులను ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఆదుకోవాలని స్థానిక కళాకారుల పోరాట సమితి నాయకులు మీసాల రాముమాదిగ కోరారు. బుధవారం కళాకారులు పట్టణంలోని బాబూజగ్జీవన్ రామ్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి, జిల్లా అధ్యక్షుడు బొల్లె విష్ణు, నాయకులు రాజగోపాల్, చందు, పాము నాగులు, మీసాల నాగరాజు, మద్దిలేటి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



పెద్దకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షిక సంవత్సర కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలు, కోలాటాలతో ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటీ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీ రేణుక నాగరాజు, నాయకులు రవినాయక్, ఎస్‌ఐ రాముయాదవ్, లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ వెంటయ్య, చంద్రయ్య, కర్ణాకర్‌రెడ్డి, గణేశ్‌రావు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని 17వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. వార్డులోని సమస్యలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.

ఎమ్మెల్యేకు సత్కారం

ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని తాళ్లనర్సింగాపురం గ్రామస్తులు బుధవారం సత్కరించారు. తమ గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి తొలగించేందుకు కృషిచేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ఆస్తిపన్నుకు ప్రత్యేక కౌంటర్

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని ప్రజలందరూ ఆస్తిపన్నును కట్టేందుకు వీలుగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లుగా మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్నులో ఏవైనా తేడాలున్నా, సందేహాలున్నా, ముదింపు విషయంలో ఏవైనా ఫిర్యాదులు ఉన్నా మేనేజర్ రాజకుమారిని కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు నంబర్.8143414200 నంబర్‌లో సంప్రదించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

'మనుసంస్కృతి' గ్రంథాన్ని ఆవిష్కరించడం సిగ్గుచేటు



నిరసన వ్యక్తం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 1776లో మనువు రాసిన మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ పాఠ్యాంశ రూపకంగా యూనివర్సిటీల్లో ప్రవేశపెడుతున్న దానిని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో మార్పు చేయాలనే కుట్ర మంచిది కాదని, ఆర్‌ఎస్‌ఎస్ అడుగు జాడల్లో ప్రజలందరికి ఇబ్బందులు కలిగించే మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొస్తూ ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని రద్దుచేయడమే అని అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింతా శివకుమార్, కృష్ణ, చంద్రయ్య, శివుడు, బాలమల్లేశ్, అనిల్, రాజు, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వెల్దండ: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ విజయ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మోహన్‌లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కావున ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అన్నిశాఖల మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు విధిగా హాజరుకావాలని సూచించారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కందనూలు: వచ్చేనెల 13న జరిగే మహబుబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అధ్యాపకులకు పిలుపునిచ్చారు. బుధవారం యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల క్యాంపెన్‌లో భాగంగా జిల్లా కేంద్రంతో పాటు కల్వకుర్తిలోని డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, శ్రీధర్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, పి.మహేశ్ బాబు, కె.శంకర్, పి.రామేశ్వరయ్య వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శివస్వాముల ఇరుముడి మహోత్సవం



ఉప్పునుంతలలో శివస్వాములు, భక్తులు

ఉప్పునుంతల: స్థానిక కేదారేశ్వరాలయం ఆవరణలో బుధవారం శివస్వాముల ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

కొల్లాపూర్: పట్టణంలోని శివాలయంలో బుధవారం శివస్వాముల ఇరుముడి ధారణ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గురుస్వామి భీమయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని శ్రీకోదండరామాలయంలో బుధవారం శివ మాలాధారణ స్వాముల ఇరుముడి భక్తి భావంతో నిర్వహించారు. గురుస్వామి కోనేటి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో మహాపడి పూజ జరిపారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, రానోజీ, అంజి పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శివస్వాములు బుధవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. శివాలయంలో శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహిస్తూ శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు. మండల కేంద్రానికి చెందిన ముస్లిం సోదరుడు నయ్యూం కుటుంబ సభ్యులు శివస్వాములకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో శివస్వాములకు ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు బారిగారి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బాశమోని రాములు, సత్యనారాయణ, రమేశ్, సురేశ్, నర్సింహ, పరమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో శివస్వాములు ఉదయం నుంచి శివాలయ ఆవరణలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజారి శంకరయ్య ఆధ్వర్యంలో శివస్వాములు పూజల్లో పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

తాడూరు: మండల కేంద్రంతో పాటు మేడిపూర్, ఆస్పత్రి పరిధిలోని కుమ్మెర గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం 341 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ ఇస్మాయిల్, శివశంకర్, రాజేశ్వరి, కుర్మయ్య, చారమ్మ, శ్రీనివాసులు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం 573 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. 47మందికి కంటి అద్దాలను అందజేశారు.

ఉప్పునుంతల: మండలంలోని దేవదారికుంట తండాలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తారాసింగ్, సర్పంచ్ పర్వతాలు నాయక్ ప్రారంభించారు. కంటి చూపు మందగించిన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయడంతోపాటు అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు వారు తెలిపారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు బావాయిపల్లిలో కంటి వెలుగు కొనసాగుతుంది. బుధవారం 378 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 28మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు డాక్టర్ దశరథం, ప్రసాద్ తెలిపారు.

ప్లాస్టిక్‌పై నిషేధం

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో బుధవారం నుంచి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధిస్తున్నట్లు కమిషనర్ ఆశ్రిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందితో టీంలు ఏర్పాటు చేసి నిత్యం పరిశీలిస్తూనే ఉంటామని ఆయన తెలిపారు.

నాణ్యతలో రాజీపడొద్దు



మున్సిపల్ ఏఈకి సూచనలు చేస్తున్న ఈఈ విజయ్‌భాస్కర్ రెడ్డి

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ ఈఈ విజయ్‌భాస్కర్ రెడ్డి పరిశీలించారు. బుధవారం పట్టణంలోని 7వ వార్డులో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ శ్రీనుతో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో అప్పుడే వేసిన రోడ్లపై ఎవ్వరు దాటకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఏఈ శివకృష్ణకు సూచించారు. క్యూరింగ్ విషయంలో కొంత అలసత్వం ఉన్న విషయాన్ని గుర్తించి, మరోమారు ఇలాంటి తప్పిదాలు లేకుండా సరిచేసుకోవాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ సకాలంలో పనులను పూర్తిచేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవితం



కల్యాణోత్సవంలో పీఠాధిపతులు

తెలకపల్లి: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవితం సాధ్యమవుతుందని ఓంకార అచల పీఠాధిపతులు శ్రీ రాంమగుడు గురుబ్రహ్మేంద్ర స్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్నారంలో వెలసిన శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ఆలయ వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు గురుబ్రహ్మేంద్ర స్వామితో పాటు ఆలయ అధ్యక్షుడు మురళీధరాచార్యులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిరంజన్, రమేశ్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు జగన్నాథం, గంటమఠం పీఠాధిపతి నాగభూషణం, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట: వేసవి సమీపిస్తుండడంతో పట్టణంతో పాటు గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన జరిగన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలు పర్యటించి నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని కోరారు. రైతులకు నిరంతరం 24గంటల కరెంటు సరఫరా జరిగే విధంగా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంత్ర్యానాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత, ఎంపీడీఓ, పీఆర్‌ఏఈ సందీప్, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



అల్పాహారం పంపిణీని ప్రారంభిస్తున్న ఎస్‌ఎంసీ చైర్మన్ ప్రేమ్‌కుమార్

లింగాల: మండలంలోని లింగాల, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాష మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తరగతులు ఉంటాయని, ఒక్కో విద్యార్థికి రూ.15 విలువ గల అల్పాహారం అందిస్తామని తెలిపారు.

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు హెచ్‌ఎం అంజయ్య అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



కేజీబీవీలో స్వయం పరిపాలన దినోత్సవం

వెల్దండ: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌నాయక్, హెచ్‌ఎం జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసన్న, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, సంగీత, పర్వతాలు, నాజియా, గీత తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థినులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జీసీడీఓ సూర్య చైతన్య, కేజీబీవీ స్పెషలాఫీసర్ సైదా పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ నాయకులు

తాడూరు: రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అసెంబ్లీ నాయకులు కొండా నాగేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారిలు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా గోస, బీజేపీ భరోసా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన గాడి తప్పిందన్నారు. అనంతరం మండలంలోని తిరుమలాపురానికి చెందిన ఆయా పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేశారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో లోహిత్ రెడ్డి, వెంకట్‌నారాయణ, సుధాకర్, సుల్తాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కందనూలు: రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో భాగంగా బుధవారం శ్రీపురంలో శక్తికేంద్ర ప్రముఖ్ జి.మల్లేష్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మండల అధ్యక్షుడు జి.బచ్చిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అపర్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, బూత్ అధ్యక్షుడు దారెడ్డి దయానందరెడ్డి, జూపల్లి శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.